చేపల మార్కెట్ నిరుపయోగం

- పశువుల కొట్టంగా మారిన షెడ్
- పదమూడేళ్లయినా పట్టించుకునే వారే లేరు
- రోడ్డుపైనే చేపల విక్రయాలు, వ్యాపిస్తున్న దుర్గంధం



పదమూడేళ్లుగా నిరుపయోగంగా ఉంటున్న చేపల మార్కెట్ షెడ్

కమలాపూర్ : మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చేపల మార్కెట్ నిరుపయోగంగా మారింది. సుమారు పదమూడేళ్ల క్రితం రూ.5 లక్షల ఆర్‌కేవీవై నిధులతో స్థానిక ఊరచెరువు శిఖం భూమిలో మార్కెట్ నిర్వహణ కోసం ఒక షెడ్ నిర్మించారు. అది పూర్తయి పదమూడేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు దానిని పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో స్థానికులు కొందరు చేపల మార్కెట్ షెడ్‌ను పశువుల కొట్టంగా వినియోగిస్తూ తమ పశువులు, మేకలు, గొర్రెలను అందులో కట్టేసుకుంటున్నారు. చేపల మార్కెట్‌లో అన్ని వసతులు కల్పించి వినియోగంలోకి తెస్తే మండల ప్రజలకు అన్ని వేళలా తాజా చేపలు అందుబాటులో ఉండటమే కాకుండా మరికొన్ని మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఇప్పటికైనా చేపల మార్కెట్ షెడ్‌ను వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భరించలేని దుర్గంధం..

తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉదయం, గుడిబండ వద్ద ప్రతీ రోజు సాయంత్రం జరిగే కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డుపైనే మత్స్యకారులు నిత్యం చేపలు విక్రయిస్తున్నారు. మహిళలు చేపలను విక్రయిస్తున్న ప్రాంతాల్లోనే రోడ్డు వెంట వాటిని కోసి శుభ్రం చేస్తున్నారు. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో భరించలేని దుర్గంధం వ్యాపిస్తుండటంతో స్థానికులు ఈ వాసన భరించలేక పోతున్నారు.



గుడిబండ వద్ద రోడ్డుపైనే చేపలు కోసి శుభ్రం చేస్తున్న మహిళలు



గొల్లవాడకు వెళ్లే దారికి అడ్డంగా నిలిపిన వాహనాలు

వాహనదారులకు ఇబ్బందులు..

గుడిబండ వద్ద రోడ్డుపైనే చేపల విక్రయాలు సాగిస్తుండటంతో ఆ సమీపంలోని గొల్లవాడకు వెళ్లడానికి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. సాయంత్రం వేళ చేపల విక్రయదారులు, కొనుగోలు కోసం వచ్చిన వినియోగదారులతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోతుంది. వినియోగదారులు తమ వాహనాలను గొల్లవాడకు వెళ్లే దారికి అడ్డంగా రోడ్డుపైనే నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు.

క్లుప్తంగా

ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న పరపతి సంఘం సభ్యులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సవరం జోసెఫ్(పెయింటర్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జీవనజ్యోతి సహాయక సహకార పరపతి సంఘం సభ్యులు జోసెఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అందజేసిన వారిలో జీవనజ్యోతి పరపతి సంఘం సభ్యులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

ఎల్కతుర్తి : ఎల్కతుర్తి తహసీల్దార్‌గా ప్రసాద్‌రావు బుధవారం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ జగత్‌సింగ్ కలెక్టరేట్‌కు బదిలీ కాగా అక్కడ పని చేసిన ప్రసాద్‌రావును ఇక్కడికి బదిలీ చేశారు. దీంతో ప్రసాద్‌రావు విధుల్లో చేరగా కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.

నడికూడలో..



తహసీల్దార్ రాణికి పూల మొక్క అందించి స్వాగతం పలుకుతున్న సిబ్బంది

నడికూడ: నూతన తహసీల్దార్‌గా పి.రాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన రాణికి రెవెన్యూ సిబ్బంది పూల బొకే అందించి స్వాగతం పలికారు. కాగా 50 రోజుల వ్యవధిలో తహసీల్దార్ మారడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన అశోక్

శాయంపేట : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన జాగృతి యువత రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాగృతి కార్యక్రమాలపై, ఈ నెల 17న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో తలపెట్టిన రైల్‌రోకో కార్యక్రమంపై చర్చించినట్లు అశోక్ తెలిపారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శాయంపేట : తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో వి ద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్న భో జన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించా లని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మామిడి రా ధమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంఈఓ గడ్డం భిక్షపతికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పని చేస్తున్నామని, త మకు పని భద్రత, కనీస వేతనం, ప్రమాద బీమా, సామాజిక భద్రత, పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు దాసరి దేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధీనంలోనే విద్యారంగం ఉండాలి



విద్యారంగ సమస్యలపై చర్చిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

పరకాల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పేదలకు అందుబాటులో లేకుండా ప్రయత్నాలు చేస్తున్నాయని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సేకరణలో భాగంగా బుధవారం మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020ని కుట్రపూరితంగా రూపొందించారని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నెప్-2020 అమలు జరిగితే పేద విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యను అందించడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ ఆధీనంలో విద్య కొనసాగడానికి ఉపాధ్యాయులను, పౌరులను చైతన్యం చేసే బాధ్యత ఫెడరేషన్ తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, సిహెచ్ సుదర్శనం, తదితరుల పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ఆశీర్వాదం కావాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



పరకాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

పరకాల: ఏడాదిన్నర పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం కావాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. సర్పంచ్‌లుగా కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తేనే ప్రభుత్వం నుంచి ఆయా గ్రామాలకు అభివృద్ధి నిధులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. తాము అధికారంలో ఉంటే మరో పార్టీకి సంబంధించి వారు సర్పంచ్‌గా ఉంటే మాట విననందున అలాంటి గ్రామాలకు నిధులు ఇవ్వడం సాధ్యపడదని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పరకాల, నడికూడ మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు, సీఎం ఆర్‌ఎఫ్‌కు అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో 4030 మందికి రూ.27కోట్ల 63లక్షల72వేల 700 పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, శ్రీకుంకుమేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, నాయకులు పాడి ప్రతాప్‌రెడ్డి, చందర్, మల్లారెడ్డి, గోనాథ్ పాల్గొన్నారు.



వేలేరు : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ఆత్మకూరు: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. స్థానిక రైతు వేదికలో బుధవారం ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కమలాపురం రమేష్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీధర్, మండల అధ్యక్షుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణలక్ష్మి

వేలేరు : పేదింటి ఆడపిల్లలకు కల్యాణలక్ష్మి పథకం ఒక వరమని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.వరుణ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ.సురేందర్, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్, కిషోర్, దిలీప్, దయాకర్, ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓలదే కీలక పాత్ర

- స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్. వెంకన్న



బీఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్న ఆర్డీఓ వెంకన్న

వేలేరు : ఓటరు జాబితా తయారీలో బూత్ లెవల్ అధికారులదే కీలక పాత్ర అని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీ.ఎస్ వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఇళ్లను సర్వే చేసి, కొత్త ఓటర్లను నమోదు చేయాలని, ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే సరిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా తయారీలో మార్పులు, చేర్పులు, మరణించినవారి వివరాలు, వలస వెళ్లిన వారి వివరాలు స్వయంగా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్.కోమి, ఆర్‌ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ హేమానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లు శాంపిల్స్ సేకరణ



శాంపిల్స్ సేకరిస్తున్న పోలీసులు

ఆత్మకూరు : మండలంలోని హౌజ్‌బుజుర్గు, కటాక్షపూర్ గ్రామాల్లోని కల్లు మండువల్లో బుధవారం పోలీస్ సిబ్బంది నాణ్యతా పరీక్షల కోసం కల్లును సేకరించారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ మాట్లాడుతూ కల్లు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించినట్లు చెప్పారు. కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే పార్టీలోకి చేరికలు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసే వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని లోక్యాతండా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. లోక్యాతండాలో బీఆర్‌ఎస్ దాదాపు ఖాళీ అయిందని మాజీ సర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వేలేరు మాజీ సర్పంచ్ మల్లికార్జున్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నాయకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- అడిషనల్ డీఆర్డీఓ (సెర్ప్) వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఓ వెంకటేశ్వర్లు

కమలాపూర్: మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను స్వశక్తి సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీఆర్డీఓ (సెర్ప్) వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల గ్రామైక్య సంఘాల్లో బుధవారం ఇందిరా మహిళాశక్తి సంబురాల ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. మండలంలోని శ్రీరాములపల్లిలో నిర్వహించిన శ్రీసాయితేజ, లక్ష్మీనరసింహ గ్రామైక్య సంఘాల ప్రత్యేక సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా అభివృద్ధి పథకాలు పెట్రోల్‌బంక్, ఆర్టీసీ బస్సులు, మహిళా క్యాంటీన్లు, స్కూల్ యూనిఫామ్స్, అమ్మ ఆదర్శ పాఠశాలలు, లోన్, ప్రమాద బీమా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎంటర్‌ప్రైజెస్ నిర్వహణ వంటి పథకాల గురించి మహిళలకు వివరించారు. డీపీఎం దయాకర్, ఏపీఎం నారాయణ, సీసీలు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

దామెర : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని డీపీఎం (ఫైనాన్స్) అనిత అన్నారు. మండలంలోని ఊరుగొండ, దుర్గంపేట్ గ్రామాల్లో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించారు.



దామెర: దుర్గంపేట్‌లో పాటలు పాడుతున్న కళాకారులు

కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల పాడిన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వ్యాపారాల్లో రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ల్యాదెళ్లలో వీ హబ్ సంస్థ ద్వారా త్వరలో శిక్షణ శిబిరాలు నిర్వహించి కుటీర పరిశ్రలు స్థాపించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం ఝాన్సీ, టీఎస్‌ఎస్ టీం లీడర్ జ్యోత్స్న, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వేలేరు : మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపీఎం జయసుధ అన్నారు. మండలంలోని పీచర, వేలేరు గ్రామాల్లోని మహిళా సమాఖ్య కార్యాలయాల్లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు బుధవారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంఘంలోని సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద భీమా, అర్హత ఉన్న అన్ని సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ఐనవోలు : దాతలు ఎన్‌ఆర్‌ఐ శైలజా సపన్‌దాస్ సేవలు మరువలేనివని జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నా రు. బుధవారం మండలంలోని పంథిని ప్ర భుత్వ పాఠశాలలో రూ.35వేల విలువగల షూ స్, సాక్స్‌లను దాతలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు. దాతల తరఫున పాఠశాలకు వచ్చిన శిరీష రమణారావులను అభినందించారు. ఎంఈఓ పులి ఆనందం, ఏపీసీ అధ్యక్షురాలు మడూరి జ్యోతి, బండి మహేందర్, హెచ్ఎంరాజు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



షూస్ అందుకున్న విద్యార్థులతో సుదర్శన్‌రెడ్డి, ఆనందం తదితరులు

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు



పరకాల : నిరసన ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాలు

కమలాపూర్ : కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు జక్కు రాజుగౌడ్, బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కమలాపూర్ హెచ్‌పీసీఎల్ గ్యాస్ ప్లాంట్ వద్ద బుధవారం కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ప్రధాని మోదీ అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు విధులు బహిష్కరించి పీహెచ్‌సీ ఎదుట నిరసన తెలిపారు. సమ్మెలో ఏఐటీయూసీ, సీపీఐ, సీఐటీయూ నాయకులు, హమాలీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాల : కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి.తిరుపతి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సందర్భంగా బుధవారం పరకాలలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి పరకాల బస్టాండ్ కూడలి వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ చేపట్టారు. సీపీఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, కార్మిక సంఘాల నాయకులు బొచ్చు ఐలయ్య, మహేశ్, పాల్గొన్నారు.

సమ్మెకు జర్నలిస్టుల సంఘీభావం

ఆత్మకూరు : దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెకు మండల కేంద్రంలో జర్నలిస్టులు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులో చట్టం వేతన చెల్లింపు చట్టాలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పోలు రాజేష్ కుమార్, ఓదెలు, సయ్యద్ వలీ, రాము, శ్రీనివాస్, అర్షం మధుకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) సంఘం మండల అధ్యక్షురాలు మామిడి రమాదేవి అన్నారు. బుధవారం ఆశా వర్కర్లు కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సత్యనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం ఉపాధ్యక్షురాలు పూజిత, కార్యదర్శి నీల, కోశాధికారి స్రవంతి, సహాయ కార్యదర్శులు కవిత, అనూష, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



శాయంపేట : మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిసస్తున్న ఆశ వర్కర్లు

కార్మికుల హక్కులను కాలరాస్తే ఖబడ్దార్

ఐనవోలు : కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను అలాగే కొనసాగిస్తే ఖబడ్దార్ అని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య హెచ్చరించారు. బుధవారం తహసీల్ కార్యాలయం ఎదుట కార్మికుల, కర్షకుల, వృత్తిదారుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీపీఎం, కేవీపీఎస్, జీఎంపీఎస్, వృత్తిదారుల సంఘం నాయకులు నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు మడిగె నాగరాజు, నారాయణ రెడ్డి, దీకొండ ఉప్పలయ్య, కే.కవిత, రామ్‌కుమార్, నర్సయ్య, గోపాల్‌రావు, పోచమ్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు : నిరసన తెలుపుతున్న కార్మిక, కర్షక, వృత్తి సంఘాల నాయకులు



ఆత్మకూరు : సంఘీభావం తెలుపుతున్న జర్నలిస్టులు



కమలాపూర్ : హమాలీలతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

ఇసుక డంపులు సీజ్

ఐనవోలు: మండలంలోని ఆకేరువాగు పరిసర ప్రాంతమైన లింగమోరి గూడెంలో ఏర్పాటు చేసిన రెండు అక్రమ ఇసుక డంప్‌లను మైనింగ్ ఆర్‌ఐ చంద్రకళ, రెవెన్యూ ఎంఆర్‌ఐ రాణి, ఎస్సై పస్తం శ్రీనివాస్‌లు సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఓ మాజీ ప్రజాప్రతినిధి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆమె ఆదేశాల మేరకు మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా బుధవారం ఆకేరు వాగు సమీపంలో దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన సుమారు 450 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేశారు. డంప్‌లను ఏర్పాటు చేసిన జున్న లవన్, షేక్ గౌరిమియాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కరెంట్ వైర్ దొంగల అరెస్ట్

దామెర : కరెంట్ వైరు చోరీ కేసులో దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు. మండలంలోని దమ్మన్నపేటకు చెందిన దుబాసి రాజేందర్‌కు చెందిన వ్యవసాయ బావి వద్ద కరెంటు వైరును ఈ నెల 7న గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని రాజేందర్ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మడికొండకు చెందిన సోగల సమ్మక్క, తూర్పాటి రమేష్, ధర్మసాగర్‌కు చెందిన దేవర ప్రవీణ్ కుమార్ వైరును దొంగిలించినట్లు నిరూపణ కావడంలో బుధవారం వారిని అరెస్టు చేసి 100 మీటర్ల వైరు, టీఎస్ 03 యూడి 3155 నంబర్‌గల ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

గంజాయి పట్టివేత



గంజాయితో పట్టుబడిన వ్యక్తులు

నడికూడ : నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తలను బుధవారం మండలంలోని వరికోల్ గ్రామంలో పట్టుకున్నారు. పరకాల ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వరికోల్‌లో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామశివారులోని కోళ్ల ఫారం వద్ద ఉన్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా సుమారు 1.924 కిలోల గంజాయి పట్టుబడి. ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన శోభనబోయిన చందు, పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన అల్లే సాయిశివ, హుజూరాబాద్ మండలం రంగాపూర్‌కు చెందిన రెడ్డిబోయిన రాకేష్, కమలాపూర్ మండలం అంబాలకు చెందిన ఆడెపు కిరణ్, కమలాపూర్‌కు చెందిన వెంగళ విజయ్ నుంచి రూ.96,200 విలువ చేసే గంజాయిని, 4 సెల్ ఫో న్లు, ఒక పల్సర్ బైక్‌ను స్వాధీనపరుచుకున్నామన్నారు. వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందిన అలువాల వినోద కుటుంబాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి బుధవారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం

దామెర : బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మాజీ బూత్ అధ్యక్షుడు సండెసారి సంతోష్‌బాబు తండ్రి గోపాల్ సంవత్సరీకం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గోపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.